# 21.(70)

## దా.కీ 150

పల్లవి: దేవుని స్తుతియించుడి! ఎల్లప్పుడు దేవుని స్తుతియించుడి! ఆ ఆ

1. ఆయన పరిశుద్ధ ఆలయమందు ఆయన సన్నిధిలో – ఆ ఆ ॥దేవుని॥
2. ఆయన బలమును ప్రసిద్ధిచేయు ఆకాశ విశాలమందు – ఆ ఆ ॥దేవుని॥
3. ఆయన పరాక్రమ కార్యముల బట్టి ఆయన ప్రభావమును – ఆ ఆ ॥దేవుని॥
4. బూరధ్వనితో ఆయనను స్తుతించుడి స్వరమండలముతో – ఆ ఆ ॥దేవుని॥
5. సన్న తంతుల సితారతోను చక్కని స్వరములతో – ఆ ఆ ॥దేవుని॥
6. తంబురతోను నాట్యముతోను తంతి వాద్యములతోను – ఆ ఆ ॥దేవుని॥
7. పిల్లన గ్రోవుల చల్లగ నూదిఎల్లప్రజలు జేరి – ఆ ఆ ॥దేవుని॥
8. మ్రోగుతాళములతో ఆయనన్ స్తుతించుడి గంభీర తాళములతో
   – ఆ ఆ ॥దేవుని॥

9.సకల ప్రాణులెహోవాను స్తుతించుడి హల్లెలూయ ఆమెన్ –
ఆ ఆ హల్లెలూయా ఆమేన్ ఎల్లప్పుడు ॥దేవుని